# వసంతకోకిల

## యస్.యల్.యన్.స్వాతి

పక్కింటి పిట్టగోడ మీద ఒక కాలు పెట్టి ఆ కాలు మీద రెండుచేతులూ ఆన్చి ఆమె వైపు తదేకంగా చూస్తున్నాడు మూర్తి. వీధిలోకి వచ్చి కరివేపాకు కొంటున్న సత్య కూడా ఓ కంట అతని చేష్టల్ని గమనిస్తూనే ఉంది.

ఎర్రటి చీరలో తెల్లని పసిమిఛాయ అందంలో చూపరులను ఇట్టే ఆకర్షించే సోయగం ఆమెది. లోపల పళ్లు వేస్తూ అచేతనంగా బయటకు వచ్చిన ఆమె, కిన్నెరసాని తలదన్నేట్టుంది. బ్లౌజులో ఉక్కిరిబిక్కిరి అవుతున్న యవ్వనపు సిరులు, వాటిని గట్టిగా వేరుచేస్తూ మధ్య నుంచి వెళ్ళిన పైట బొడ్లో దోపి ఉంది. చిన్న ముడత పడ్డ ఆ చిరుత నడుము చెమట చిత్తడిలో తడిసిన ఎర్రని జాకెట్టు ఆమె అందాన్ని ఆకర్షణీయం చేస్తోంది. శంఖాకారం మెడ, శ్రీకారంలా చిన్న నోరు చెంపకు వారెడేసి కాటుక కళ్లు పనుల అలసటతో కందిన ముఖం లేత గులాబి ఎరుపుల మిశ్రమంతో ముద్దొచ్చేలా ఉంది. నుదుటి మీద ఆడుకుంటున్న ముంగురులు, చెమటకు తడిసి జాలువారుతున్న తిలకం, కవుల వర్ణనకు ఏమాత్రం తీసిపోని అందాలరాశి ఆమె. ముప్పయి రెండేళ్లయినా ఆమెలో గ్లామర్ తగ్గలేదు. ఇరవై మూడంటే నమ్మని వారుండరు కూడా. అలాంటి శరీర సౌష్టవం ఆమెది.

డిగ్రీ ఫైనల్ వ్రాసి ఉద్యోగాన్వేషణలో పడ్డిన మూర్తికి వయసు కోరికలు మీదపడి చంపేస్తున్నాయి. ప్రేమకోసం అతడి హృదయంలో పడింది ఆమె. ప్రేమ చిగురించడానికి వయసేమిటి? సత్య ఆ ఇంట్లో దిగిన నాటి నుంచి ఆమెని గమనిస్తూ, ప్రేమిస్తూ, ఆరాధిస్తూ అల్లరి పెడుతున్నాడు మూర్తి. డిగ్రీ చదివే రోజుల్లో ఎందరో అమ్మాయిలు అందగత్తెలు తెలివైనవాడనీ తన చుట్టూ తిరిగినా, ఫస్టు రాంకు స్టూడెంటుగా వారిని కన్నెత్తయినా చూడని మూర్తికి, వారిలో లేని సౌకుమార్యం, అందం, శృంగారం ఆమెలో కనుపించాయి. తీర్చిదిద్దబడిన అందాలరాశి ఆమె. అందుకుతగ్గ చక్కని పేరు సత్య. మూర్తి ఆమె రూపాన్ని చూసి మరి వుండలేక లేచి ఆమె దగ్గరగా వెళ్ళి "మీరు చాలా అందంగా వున్నారు. ఎర్రని ఏపిల్ పండులా" అనేసాడు.

ఛీ... ఫో... నీ చిలిపి మాటలు, చేష్టలూనూ అని సిగ్గుపడుతూ చిరునవ్వు నవ్వుతూ మూర్తి బయట వుండగానే తలుపులు వేసింది సత్య. ఆ అబ్బాయి అలా చూస్తుంటే ఒళ్లంతా సిగ్గు మొగ్గయి ముడుచుకున్నట్టయి పోతుంది సత్యకు. చక్కగా అందంగా కాస్త సన్నమైనా, పర్సనాల్టీగా వుండి టక్ వేసుకుని నుదుటిని పడే క్రాఫింగ్‌తో చక్కని మీసకట్టుతో చురుకైన కళ్ళు, హౌరవైన స్వభావం, నిర్భయమైన మాటకారితనం, ఆ అబ్బాయిలో ఏదో ఆకర్షణ ఆ చూపుల్లో ప్రేమభావం, అభిమానం, ఆకలి కోరికలు తొణికిసలాడతాయి. ఆ చిన్నకళ్లతో సూటిగా చూసే ఆ చూపులు, శరీరంలో ప్రతీ అణువు వెతికినట్టుగా పులకరించి పోతుంది.

పెళ్ళయిన పది సంవత్సరాలలో ఇలాంటి అనుభూతులెన్నడూ ఎరుగదు సత్య. ఆ అబ్బాయి ఆకతాయి తనం, ఓరచూపులు, తనలో దాగిన ఏవో కోరికలను రెచ్చగొడుతున్నాయనిపిస్తోంది సత్యకు. పదేళ్ల సంసార జీవితాన్ని నెమరువేసుకుంటే థ్రిల్లింగ్ ఏమీ చవిచూడలేక పోయింది. పల్లెటూర్లో ఇంటర్ వరకూ చదువుతున్నప్పుడు తన వెనకపడే ఆకతాయి కుర్రాళ్లను ఆటపట్టించి, వాళ్ళ అల్లరిలో అర్థాన్ని తెల్సుకునే వయసు కాదు. భయంగానూ, గుంభనగానూ ఇంట్లో తలదాచుకునే సంసార పక్షం అమ్మాయి, ఏవో మూగ కోరికలు వున్నా అణుచుకోవడం తప్పనిసరి. భర్త ఓరచూపులు చూడాలని, తన చుట్టూ తిరగాలని, చిలిపిగా తనని అల్లరి చేయాలని, ఆఫీసు నుంచి వచ్చి కొంటెగా ప్రవర్తించాలని, భర్త గురించి, సంసారం గురించి ఆ సంసార జీవితంలోని సరిగమల గురించి ఎన్నో కలలు కంది కానీ అనుకున్న ఒక్కటీ సత్యకు తీరలేదు.

"మీరు చాలా అందంగా వుంటారు" ఇంట్లో దిగినప్పుడు, ఇప్పుడు మూర్తి అన్నమాటలు సత్య చెవుల్లో గింగురుమంటున్నాయి. పదేళ్ల తరువాత విందా మాటలు. ఇంటర్ తరువాత కాలేజీకి దూరం కావడంతో "నీవు లేకపోవడం కాలేజీ బ్యూటీ లేకుండా పోయిందే" అని స్నేహితులు అంటే సిగ్గుపడేది.

ఇక భర్త విషయానికొస్తే గుమస్తా గిరి చేసే అతనో జడపదార్థం. తన అందం మీద గాని, తన మీద గాని ఇంట్రెస్ట్ లేదాయనకి. దేశాన్ని ఉద్ధరించేస్తున్నట్టు రాత్రి పగలు ఆఫీసుకి గబ్బిలంలా అంటుకుపోయే వ్యక్తి అతను. భర్త అనురాగం అభిమానం చవిచూడాలని, భర్తకు ఇష్టమైనవి చేసిపెట్టాలని, అతని గిలిగింతలకు ఆప్యాయతకూ పులకరించాలని, ఎన్నో ఆశలు అవి నీటిలో వేసిన గులకరాళ్లలా, అంతర్గతంగానే వుండిపోయాయి. పెళ్ళయి వచ్చిన నెలలోనే తనెలా వుండాలో తెల్సిపోయింది సత్యకు. పదేళ్ళుగా అన్ని సరదాలూ, సంతోషాలూ చంపుకొని కార్యేషు దాసిగా శయనేషు రంభగా గడుపుతోందది తప్ప, జీవితంలో అందమైన అనుభవాలకు తావే లేదు. తన కోరికలతో పనిలేదాయనకి. అధికారి ఇనప పద ఘట్టనల క్రింద నలిగిపోతూ బానిసగా పనిచేయడంలోనూ సహోద్యోగుల వ్యసనాలను అలవర్చుకోవడంలోనూ అతను చూపే శ్రద్ధ తన భార్యమీద లేదు. భార్య ప్రక్కలో వున్నా అధికారి రమ్మన్న టైముకి వెళ్ళిపోగలడాయన! అదే భార్య ఇవాళ త్వరగా రండి సినిమాకి వెళ్దాం! అంటే ఇన్స్పెక్షన్ వుంది అంటూ అర్ధరాత్రి వచ్చేవరకూ టైమున్న రోజు ఇంటికి వచ్చి భోజనం చేసినట్లే ఏ రోజైనా రాత్రి ముందుగా వస్తే పెళ్ళాం వుంది కదా అని ఆ ఆకలి కూడా తీర్చుకునే వారు. అతనితో పాటు తనూ స్పందనలేని మనిషిగా మారినా, ఆకలి గుర్తుగా ఇద్దరు పిల్లలు కలిగినా, తన అందాన్ని వయసునీ తెలియనీయకుండా కాపాడుకుంది సత్య. గతాన్ని తల్చుకుంటూ నాలాగా ఎందరో అనుకుంది.

★ ★ ★

తన ప్రతీ కదలికనూ గమనిస్తూ మూర్తి తనమీద ఎంతో శ్రద్ధనూ ప్రేమను చూపిస్తున్నాడు. తన్నో అందమైన దేవతగా ఆరాధిస్తున్నాడు. వయసులో వున్న కుర్రాడికి ఈ వయసులో వున్న నాపై ప్రేమేమిటి? మొదట్లో మనసు సందిగ్ధావస్థలో పడినా, మూర్తి హౌరవకూ నిష్కళంకమైన, అమాయకమైన అతని ప్రేమ తనను బందీని చేసింది. జీవితంలో ఏవో మధుర స్మృతులు చేతికి అందినట్టుగా భావించింది. ఈ వయస్సులో ఇద్దరు పిల్లలుండి ఇదేమిటి? అంతరాత్మ దెప్పిపొడిచింది.

"మనసులో భావాలు ఎప్పుడు చిగురిస్తే అదే ప్రేమ! దానికి వయసుతో నిమిత్తం లేదు! నా ముప్ఫై ఏళ్ళ జీవితంలో పొందని సరదాలు

ఆనందాలు ఇప్పుడు రావటం నీకు అసూయగా వుందా! మనసు ప్రశ్నించింది. అంటే నిన్ను నీవే అర్పించుకుంటావా? మనసు మూగబోయింది. మూర్తి ప్రేమ మంచీ చెడులను సత్య బేరీజు వేసుకుంటూంది.''

★ ★ ★

ఈ గ్రీన్ శారీలో రామ చిలుకలా వున్నారు. 'యూ ఆర్ ఏన్ ఏంజిల్' ఇంట్లోకి వచ్చి తన రూపాన్ని చూసి విశ్లేష్టమైన మూర్తి పొగడ్తలకు శరీరం దూదిపింజలా తేలిపోయింది సత్యకు. అరెరె! అంతా మేచింగ్ వేసుకొని చేతికి ఈ రెడ్ గాజులేంటి నాన్సెన్స్! ఉండండి వస్తాను అని ఎంత విసురుగా వెళ్ళాడో అంత తొందరగా వచ్చాడు. అతని చేతిలో గాజుల పెట్టె గ్రీన్ కలర్ మీాద గోల్డు డిజైన్! ఇలా రండి గబగబా చనువుగా తన చేతులు అందుకొని పాత గాజులు తీసేసి ఆ స్థానంలో కొత్త గాజులు తొడిగాడు.

ఆమె అర్ధనిమిలిత అయ్యింది. తనపై అతనికి గల ప్రేమకు చలించిపోయింది. చేతులు మెత్తగా నొక్కుతూ గాజులు తొడుగుతూ వుంటే, నిర్జీవంగా పడివున్న హార్మోనియం పెట్టెలోని స్వరాలను ఆ చల్లని చేతులతో పలికిస్తున్నట్టుంది. గాజులు వేసి ఆ చేతుల్ని ఒక్కసారిగా ముద్దుపెట్టుకున్నాడు మూర్తి.

జరిగిన ఆ హఠాత్పరిణామానికి ఆశ్చర్యపోయాడు మూర్తి! ఏమిటిది!! తన చేతులు విసురుగా లాగేసుకొని బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి తలుపు వేసుకుంది, సత్య.

పరుపుమీాద బోర్లా పడుకొని వెక్కివెక్కి ఏడుస్తోంది సత్య. తనకి ప్రేమతో అతను తెచ్చిన గాజులు ఎంతో అందాన్నిచ్చాయి. కానీ ఆ పెదాల వేడి స్పర్శతో అతని ముద్దు నరాల్ని పిండేసింది. ఈ వయసులో ఈ భావాలు స్పందనలు ఏమిటి? ముప్పై దాటితే ఆడదానిలో కోరికలు ఎక్కువౌతాయని ఎవరో అనగా వింది. అది తన పట్ల వాస్తవమయ్యేట్లుంది. ఇంతవరకూ అణగారి వున్న తన కోరికలు స్వేచ్ఛను కోరుతున్నాయి.

★ ★ ★

ఆ రోజు సత్య స్నానం చేస్తోంది. విసరుగా ఓ కాయితం ఉండచుట్టి బాత్రూం పై భాగం నుంచి సరిగా ఆమె హృదయంపై తగిలింది. గతుక్కుమంది ఇది ఎవరి పని! ఆయన ఇంట్లోనే వున్నారు గాని అతని నరనరాల్లో ఇలాంటి చేష్టలు లేవు మరెవరు? గబగబా విప్పి చదివింది.

అందాలరాణి సత్య గారూ!!

మిమ్మల్ని గాఢంగా ప్రేమిస్తున్నాను. నేను మిమ్మల్ని పొంద గలిగితే ఈ జన్మధన్యమైనట్లే!!

మీా మూర్తి.



ఆమె వళ్ళు పులకరించింది. చల్లటి నీటితో వళ్లు తడిసినా వంట్లో నించి వేడి వాయువులు రాసాగాయి. అలాంటి ఉత్తరం చదవటం ఇంకొకళ్ళు తనకి వ్రాయటం అదే మొదటిసారి. సత్య అందంగా నవ్వుకుంది ఆ వుత్తరాన్ని గుండెలకు హత్తుకుంది. ఆమె బుగ్గలు సొట్టలు పడి సిగ్గుతో సొగసులు విరజిమ్మాయి.

★ ★ ★

టైము తొమ్మిది దాటింది. ఇంకా భర్త జాడ లేదు. ఆమె ఆలోచనలన్నీ మూర్తి గురించే. పాపం ఓ కాలేజీ అమ్మాయిని సిన్సియర్‌గా ప్రేమిస్తున్నట్టుగా తనను ప్రేమిస్తున్నాడు. ఆ రాత్రి ఆమెకు నిద్రలేదు. సలసలా కాగిపోతున్న వంటి తాపాన్ని భరించలేకపోతోంది సత్య. ధర్మామీటరుకు దొరకని వేడి, ఆమె ఒళ్లంతా ఆక్రమించుకొని, అరవిరిసిన ఆమె అందాల్ని ఆరగిస్తూ ఏదో బాధను రగిలిస్తోంది. బయట వాన తుంపర పడుతున్నా చల్లటి గాలి వీస్తున్నా ఈ వేడి ఏమిటి? తనకి జ్వరం కాని రాలేదు కదా? సత్యకి అనుమానం వచ్చింది. ఏదో కావాలనే తపన ఎప్పుడూ లేని వింత జ్వరం కోరికలు విచ్చుకొని కార్చిచ్చులా శరీరాన్ని దహిస్తున్న వేడి. చల్లటిగాలులు కూడా ఆమె శరీరాన్ని తాకి వెచ్చగా మారుతున్నాయి. ఆ తాపాన్ని భరించలేక పోతోంది.

తలగడాలు ఆమె వేతిలో ముద్దైపోతున్నాయి. ఆ శరీరం అటూ ఇటో దొర్లుతూంటే "ఎంత అదృష్టం?? అని ఆమె శరీరాన్ని ముద్దిడుతోంది పరుపు. శరీరం మీద బట్టలు విరాగ్గా తోస్తున్నాయామెకు. లేచి వెళ్ళి డ్రస్సింగ్ టేబులు వద్ద తన అందాన్ని చూసుకుంది. ఎర్రని కళ్ళు రేగిన జుట్టు ముద్దొచ్చే ముఖం ఆమెకే అత్యంత అందంగా కనిపిస్తోంది. ఉఛ్వాస నిశ్వాసలతో ఆమె వక్షోజాలు కట్టలు తెంచుకొని బయటపడేలాగ ఎగసెగసిపడుతున్నాయి. అందుకు సాక్షిగా మొదటి హుక్ తెగిపోయింది పయిట జారింది. బట్టలు ఒకటొకటి ఊడదీసి బీరువాలోంచి పాత నైలాన్ శారీ తీసి కట్టుకుంది సత్య. అదామెకి దేవతా వస్త్రంలా ఉంది. చల్లగా వున్న ఆ చీర ఆ సొగసుల్ని ఖచ్చితంగా చూపిస్తూ ఆర్తితో ఆమె వంటికి అతుక్కుపోయింది.

బయట తలుపు చప్పుడైయింది. గబాలున వెనుదిరిగింది సత్య. అతను మూర్తి ముఖం మీద పడుతున్న క్రాపు తడిసి ఉంది బట్టలు అక్కడ కూడా తడిసిపోయాయి. బయట వాన జోరుగా పడుతుందీ. బహుశా వాళ్ళ యింటి నుంచి వచ్చేలోపల తడిసి వుంటాడు.

సత్యగారూ మీ ఆయన ఈ రాత్రి రారట. చివరి వేతో ఈ వుత్తరం పంపారు. ఆ మొదటి మాటలు విన్న సత్య మరేమీ వినే స్థితిలోలేదు. ఆమె బాహులులు మూర్తిని అమాంతం వాటేసుకున్నాయి. నైలాన్ చీరతో గల శరీరస్పర్శకు మూర్తిలోని కోరికలు విజృంభించాయి. మధ్య వయసు కోర్కెల మనసుల మధ్య ఆకలి. ఒకటి కోర్కెల గుర్రం వేరొకటి అనుభవాల కళ్లెం. అంతవరకూ బరువుమోసే మంచం బాధల్లో పడింది మెత్తటి పరుపు సుతిమెత్తగా నలిగిపోతోంది. ఆర్తీ ఆరాధన, ప్రేమకోరిక, ముద్దుముచ్చటల కలగలుపు. ఇది అమృతం ఇది స్వర్గం ఎక్కడో లేదు నీ దగ్గరే. నీ దగ్గరే ఆమె సర్వస్వం ఆక్రమించుకొని కోర్కెను తీర్చుకోబోతున్నాడు మూర్తి.

వద్దు! వద్దు!! వద్దు!!! కేకలు వేస్తూ లేచింది సత్య ఆమె బ్లౌజు తడిసిపోయింది. ముఖం మీద స్వేదబిందువులు మంచం మీద ఆమె ఒక్కర్తే ప్రక్కనే మరో మంచంపై పిల్లలు ప్రశాంతంగా నిద్రపోతున్నారు. సత్య గుండె వేగంగా కొట్టుకుంటోంది. అదంతా కలా? ఎంత వాస్తవంగా వుందీ? నో అలా జరగడానికి వీల్లేదు. గుండె చిక్కబెట్టుకుంది సత్య.

★ ★ ★

"అమ్మా ప్రక్క వాటా తాళం వేసి వుందేమిటి? కాళ్లు కడుగుకుంటూ అడిగాడు మూర్తి."

## కరిష్మా కారణం కాదట!



ముఖేష్ దుగ్గల్ చిత్రం 'కాలాపానీ' లో తనని తొలగించేందుకు అజయ్ దేవ్‌గణ్ కారణమని దివ్యభారతి ఆరోపించింది. కరిష్మాకి, అజయ్‌కి మధ్య వున్న సంబంధం కారణంగా నన్ను ఆ చిత్రం లోంచి తీసేయించి కరిష్మాని రికమండ్ చేశాడని దివ్య అంటుండగా, దివ్యని తీసేయడానికి గల కారణం తనకు తెలీదని, అజయ్‌తో తనకు ఒక నటిగా మాత్రమే సంబంధం వుందని, కరిష్మా అంటోంది.

వాళ్ళు ఖాళీవేసి వెళ్లిపోయారు సడన్‌గా ట్రాన్స్‌ఫర్ అయిందట.

మూర్తి చేతిలో చెంబు జారిపోయింది శబ్దం చేస్తూ దొర్లిపోయింది.

ఇంతకీ ఇంటర్వ్యూ ఎలా చేసావురా? తల్లి వేసిన ప్రశ్న మూర్తికి వినిపించటం అతని కాళ్ల క్రింద భూమి పాతాళానికి కృంగిపోతోంది.

ఇదిగోరా ఇంటి అద్దెతో పాటు నీకు ఈ కవరు అందించమని ఆవిడ ఇచ్చింది. డబ్బు కన్నా విలువైన ఆ కవరు అందుకుని ఆత్రంగా చించి చదవసాగాడు మూర్తి.

ప్రియమైన మూర్తికి,

నీ ప్రేమ నిద్రాణమైన వున్న నాలోని భావాలను, కోరికలనూ తట్టిలేపింది. మనసు స్పందనకు గురై నీ ప్రేమకు బందీనయ్యాను, కానీ మన జీవితాలు కలుస్తాయా? మొదువారిన ఆశలు నావి. చిగురిస్తున్న కోర్కెలు నీవి. వయసు మీరిన నాకు వయసు ఎదిగే నీకు మధ్య ప్రేమ అర్థరహితం కదూ. మనం సమాంతర రేఖలం. మన సంస్కృతి, సాంప్రదాయాలకి ఎన్నో నైతిక విలువలున్నాయి. అలాంటి సమాజంలో ఆడదానిగా నేను సంసారిని. ఆ విలువ ఎవరికైనా శిరోధార్యం. వాటిన్ని అతిక్రమించటం సమాజాన్ని సంస్కృతిని, కళంక పర్చటమే. గత జన్మలో టీనేజి ప్రేమికులుగా చనిపోయి వయసుల అంతరంలో ఈ జన్మలో పుట్టామేమో. వచ్చే జన్మ వుంటే తిరిగి ప్రేమికులుగా పుడదాం! ఒక ఆడదాని వల్ల భవిష్యత్తు నాశనం చేసుకున్నావనే మచ్చనాకివ్వకు. జీవితంలో వున్నత శిఖరాలు అధిరోహించు. ఇది మన అర్థం లేని ప్రేమకు ముగింపు.

మరి నీకు కనిపించని
నీది కాని 'సత్య'!



కట్నం

"తాతయ్యా... తాతయ్యా! మీరు ఎర్రగా వున్నారు.

అమ్మ ఎర్రగా వుంది.

నేనూ ఎర్రగా వున్నాను.

మరీ నాన్నెందుకు నల్లగా వున్నారు?" అన్నాడు రాము అమాయకంగా.

"ఏమీ లేదు బాబు కట్నంలో ఐదు వేలు తక్కువైయింది. లేకపోతే మీ నాన్నకూడా ఎర్రగా వుండేవాడు."

— ఎస్. బలరాం, అలియాబాద్